మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
జనంకోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
శుక్రవారం | 13 | మార్చి | 2026 పేజీలు : 12



# పెందుర్తి నియోజకవర్గం రైల్వే అభివృద్ధి పనులకు శ్రీకారం

రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్

2వ పేజీలో



2వ పేజీలో

# విశాఖలో డెవలప్‌మెంట్ సెంటర్, జీసీసీ ఏర్పాటు చేయండి

- క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఇజ్జత్ తో మంత్రి లోకేష్ భేటీ








3వ పేజీలో

# ప్యాలెస్ డేటాతో ప్రజలను మభ్యపెడుతున్న జగన్ రెడ్డి

- కాగ్ నివేదికను వక్రీకరిస్తూ సొంత మీడియా ముందుకి వచ్చి అబద్ధాలు
- వ్యవస్థలన్నీ తన సొంత ప్రయోజనాల కోసం విధ్వంసం చేసి ఇపుడు కొత్త డ్రామా..
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, పల్లా శ్రీనివాసరావు

3వ పేజీలో




# పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా పని చేయాలి

- కలెక్టర్లకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం
- అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా



# కమర్షియల్ కు డొమెస్టిక్ గ్యాస్ వాడకంపై ఉక్కుపాదం

- 34 సిలిండర్లు సీజ్




2వ పేజీలో

2వ పేజీలో



# దేశంలోనే విశాఖకు మొదటి పరిశుభ్ర నగర స్థాయి లక్ష్యంగా కృషి చేయండి

- స్వచ్ఛ సర్వేక్షన్లో అన్ని ప్రత్యేక కార్యాచరణ చేపట్టండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

# పెందుర్తి నియోజకవర్గం రైల్వే అభివృద్ధి పనులకు శ్రీకారం

ఒకటి తరువాయి

**అనకాపల్లి , మార్చి 12 ( మనం న్యూస్ ) ::** రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సూచన మేరకు పెందుర్తి నియోజకవర్గం రైల్వే అభివృద్ధి పనులకు రైల్వే శాఖ టెండర్ ప్రకటన చేసినట్టు సీఎం రమేష్ తెలిపారు. గురువారం ఎంపీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన రైల్వే సమీక్ష సమావేశంలో పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులను ప్రత్యేకంగా ప్రస్తావించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను సీఎం రమేష్ సూచించిన నేపథ్యంలో రైల్వే శాఖ పరిగతిన చర్యలు ప్రారంభించిందని సీఎం రమేష్ తెలిపారు. సూచించిన సంబంధిత పనుల కోసం టెండర్లనుఆహ్వానించింది. ముఖ్యంగా పెందుర్తి - సింహాచలం నార్త్ రైల్వే మార్గం వద్ద శర్మ శక్తి నగర్ ప్రజలు స్మశాన వాటికకు సులభంగా చేరుకునేలా రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి డాక్టర్ సి.ఎం రమేష్ డివిజనల్ రైల్వే మేనేజర్ మరియు జనరల్ మేనేజర్ దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లారు. ఈ ప్రతిపాదనపై రైల్వే అధికారులు తక్షణమే స్పందించి రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం ఈస్ట్ కోస్ట్ రైల్వే ద్వారా టెండర్ ప్రకటన విడుదల చేశారు. ఈ పనికి సుమారు రూ. 1.72 కోట్ల వ్యయంతో నిర్మాణం చేయనున్నరన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించి సుమారు 12 నెలల్లో ప్రాజెక్టును పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ నిర్మాణం పూర్తయిన అనంతరం శ్రమ శక్తి నగర్ ప్రాంత ప్రజలకు స్మశాన వాటికకు వెళ్లేందుకుసురక్షితమైన మరియు సౌకర్యవంతమైన మార్గం అందుబాటులోకి రానుంది. ప్రజా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార దిశగా చర్యలు వెను వెంటనే తీసుకుంటున్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ కు కోటం నాయకులు ధన్యవాదములు తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు సీఎం రమేష్ చొరవతో ప్రారంభం అయ్యాయని, ఇంకా అనేక పనులకు శ్రీకారం చుట్టాలని కూటం నేతలు అన్నారు.

# కమర్షియల్ కు డొమెస్టిక్ గ్యాస్ వాడకంపై ఉక్కుపాదం



ఒకటి తరువాయి

**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 12 :** విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లై అధికారులు నగరంలోని పలు హోటళ్లు, రెస్టారెంట్లు మరియు వాణిజ్య సముదాయాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. గృహ వినియోగానికి ఉద్దేశించిన (డొమెస్టిక్) ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించారు. జిల్లావ్యాప్తంగా వివిధ బృందాలుగా విడిపోయి అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి వద్ద నుండి మొత్తం 34 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా సిలిండర్లు వాడుతున్న వారిపై ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ 1955 (నిత్యావసర వస్తువుల చట్టం) ప్రకారం కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇకపై ఎవరైనా చట్ట విరుద్ధంగా గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరిం చడమైనదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గృహ వినియోగదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తగినంత గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని చమురు సంస్థలు స్పష్టం చేశాయి. ఏదైనా సమస్యలు ఉంటే కింద పేర్కొన్న హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించవచ్చు: (హెచ్ పి): 18002333555 (భారత్): 1800224344 ( ఇండియన్): 18002333555 కలెక్టర్ కార్యాలయం కంట్రోల్ రూమ్: 0891-2590102 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు అందించాలన్నారు.

# దేశంలోనే విశాఖకు మొదటి పరిశుభ్ర నగర స్థాయి లక్ష్యంగా కృషి చేయండి

ఒకటి తరువాయి

**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 12 :** దేశంలోనే విశాఖకు మొదటి పరిశుభ్ర నగర స్థాయి లక్ష్యంగా కృషి చేయాలని, 2025 - 26స్వచ్ఛ సర్వేక్షన్లో అన్ని పారామితులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టి విధులు నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఉన్నతాధికారులను , జోనల్ కమిషనర్లను ఆదేశించారు. గురువారం ఆయన వీఎంఆర్డీఏ హెరీనా చిల్డ్రన్ థియేటర్లో జీవీఎంసీ అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, ఎస్ఎస్ వర్మ, పి. నల్లనయ్య, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, సిసిపి ఏ ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ ఇతర అధికారులతో కలిసి స్వచ్ఛ సర్వేక్షన్ లో చేపట్టవలసిన పారామితులు, కార్యాచరణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణలో జీవీఎంసీ కి మొదటి ర్యాంకు లక్ష్య సాధనకు అన్ని విభాగ అధికారులు సంయుక్తంగా పనిచేయాలని ఆదేశించారు. మరి కొద్ది రోజుల్లో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం విశాఖ నగరానికి వస్తున్నందున అన్ని స్థాయి అధికారులు వారి విధులు పట్ల విశాఖ నగర స్వచ్ఛతకు అన్ని పారామితులను క్షుణ్ణంగా పరిశీలించి తగిన కార్యాచరణ చేపట్టి విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా డోర్ టు డోర్ కలెక్షన్, వ్యర్థాల విభజన, పౌరుల ఫీడ్బ్యాక్ పై అవగాహన కార్యక్రమాలు, ఎన్జీవోలు, సోషల్ ఆర్గనైజేషన్లు, నివాసిత సంక్షేమ సంఘాల సహకారం, సి అండ్ డి వేస్ట్, పింక్ టాయిలెట్స్, ప్రజా మరుగుదొడ్లు, పాఠశాల మరుగుదొడ్లు, గ్రీన్ బెల్ట్ , త్రిబుల్ ఆర్ సెంటర్ ల నిర్వహణపై నిత్య పర్యవేక్షణ, వ్యర్థాల విభజన, బహిరంగ మల,మూత్ర విసర్జన, మొదలైన అంశాలను పరిగణనలోనికి తీసుకొని పై స్థాయి అధికారుల నుండి సచివాలయం కార్యదర్శుల వరకు వారి వారి విధి విధానాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో 12,500 మార్కులు ఉన్నాయని ఎటువంటి తప్పిదం జరిగిన మార్పులు కోల్పోవడంతో పాటు వ్యతిరేక మార్కులు పడతాయని అందుకు ప్రతి అధికారి విధుల్లో అలసత్వం వహించకుండా పనిచేయాలన్నారు. జీవీఎంసీలు అన్ని విభాగాలలో, జోనల్ కార్యాలయాలలో అధికారులు వారి వారి కార్యాలయాలలో గల మరుగుదొడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇప్పటివరకు విశాఖ నగరానికి జీవీఎంసీ యంత్రాంగం నిత్యం కృషి చేస్తూ సింగల్ డిజిట్ ర్యాంకులను స్వచ్ఛ సర్వేక్షన్ లో సాధిస్తుందని ఆదిశగా 2025 26 స్వచ్ఛ సర్వేక్షన్ లో కూడా విశాఖ నగరానికి ప్రథమ స్థానమే లక్ష్యంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం అధికారులు పారామితులకు అనుగుణంగా విధులు ఏ విధంగా నిర్వహించాలో తెలపాలని కమిషనర్ కోరగా, ప్రతి అధికారి వారి చేయబోయే విధులను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అందరు జోనల్ కమిషనర్లు, సహాయక వైద్యాధికారులు, సానిటరీ సూపర్వైజరు లు, ఇన్స్పెక్టర్ లు,సచివాలయం కార్యదర్శులు, పాల్గొన్నారు.

# విశాఖలో డెవలప్‌మెంట్ సెంటర్, జీసీసీ ఏర్పాటు చేయండి

ఒకటి తరువాయి

**విశాఖపట్నం , మార్చి 12 ( మనం న్యూస్ ) :** క్యాప్ జెమిని సీఈవో ఐమాన్ ఇజ్జత్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖపట్నంలో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులపై కీలక చర్చ జరిగింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సారథ్యంలో విశాఖపట్నం ఐటీ, డేటా సెంటర్ హబ్ గా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశంలోనే అతిపెద్దదైన గూగుల్ డేటా సెంటర్ పనులు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయి. ఇప్పటికే కాగ్నిజెంట్, టీసీఎస్ లాంటి సంస్థలు విశాఖలో ల్యాండ్ అయ్యాయి. మరో మూడునెలల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం కాబోతోంది. దేశంలో మరే ప్రాంతంలోని లేని ఐటీ ఎకో సిస్టమ్ విశాఖపట్నానికి మాత్రమే సొంతం. అన్నివిధాల అనుకూలతలు కలిగిన విశాఖలో 20వేల ఉద్యోగాలు కల్పించే సామర్థ్యం గల ఐటీ డెవలప్ సెంటర్, జీసీసీ, క్లౌడ్ సర్వీసెస్, బీపిఎం వర్టికల్స్ సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయండి. ఆంధ్రప్రదేశ్ లో ఎమర్జింగ్ టెక్నాలజీ ల్యాబ్స్ (ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ అభివృద్ధి, డిజిటల్ టాలెంట్ పైప్ లైన్) ఏర్పాటు కోసం ఏపీ విశ్వవిద్యాలయాలతో కలిసి కో డెవలప్ మెంట్ పార్టనర్ గా వ్యవహరించండి. క్యాప్ జెమినీ డెడికేటెడ్ క్వాంటం వర్టికల్ ను స్థాపించడమేగాక ఆప్టిమైజేషన్, ఫైనాన్సియల్ సర్వీసెస్, సస్టయినబిలిటీ వంటి రంగాల్లో ఎంటర్ ప్రైజ్ కస్టమర్ సేవల అభివృద్ధికి ప్రపంచస్థాయి సాంకేతిక భాగస్వాములతో కలిసి పనిచేయండి. ఆంధ్రప్రదేశ్ లో క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకారం అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు. క్యాప్ జెమినీ సీఈవో ఐమాన్ ఇజ్జత్ స్పందిస్తూ... 1967లో పారిస్ కేంద్రంగా ఏర్పాటైన తమ సంస్థలో ప్రపంచవ్యాప్తంగా 3.4లక్షల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, అందులో 2లక్షల మంది వరకు ఒక్క భారత్ లోనే ఉన్నట్లు తెలిపారు. స్ట్రాటజీ ఌ ట్రాన్స్ఫర్మేషన్, క్లౌడ్, డేటా ఌ ఏఐ, డిజిటల్ ఇంజనీరింగ్, ఎంటర్ ప్రైజ్ ప్లాట్ ఫామ్స్, మేనేజ్డ్ సర్వీసెస్, సైబర్ సెక్యూరిటీలో కోర్ వర్టికల్స్ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. భారత్ లోని హైదరాబాద్, చెన్నై, ముంబయి, పూనే, నోయిడా, కోల్ కతా, గురుగ్రామ్, భువనేశ్వర్ సహా 13నగరాల నుంచి తమ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఐమాన్ ఇజ్జత్ చెప్పారు. ఈ సమావేశంలో క్యాప్ జెమినీ ఇండియా సీఈవో సంజయ్ చాకే, డబ్ల్యుఎన్ఎస్ గ్లోబల్ సీఈవో కేశవ్ మురుగేష్ పాల్గొన్నారు. (క్యాప్ జెమినీ సంస్థ ౹23.9 బిలియన్ల వార్షికాదాయం సాధిస్తోంది. ).

# ప్యాలెస్ డేటాతో ప్రజలను మభ్యపెడుతున్న జగన్ రెడ్డి

**ఒకటి తరువాయి**

**అమరావతి / విశాఖపట్నం , మార్చి 12 ( మనం న్యూస్ ) :** రాజ్యాంగం ఇచ్చిన గొప్ప అవకాశాలను వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, ప్రజాస్వామ్య వేదిక అయిన శాసనసభను పక్కనపెట్టి ఇవాళ సొంత మీడియా ముందు వచ్చి అబద్ధాలు మాట్లాడడం ద్వారా వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి మరోసారి తన నిజ స్వరూపాన్ని బయటపెట్టారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా విమర్శించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించేందుకు ముందుకు రాకుండా దాగుడుమూతలు ఆడి, సాక్షి పత్రిక తయారు చేసిన స్క్రిప్టును చదివి వినిపించడం ఆయన రాజకీయ స్థాయిని తెలియజేస్తోందన్నారు. టీం-11 బ్యాచ్‌తో అసెంబ్లీకి వచ్చి గవర్నర్ ప్రసంగం వరకే ఉండి బయటకు వెళ్లిపోవడం ద్వారా తనను ఎన్నుకున్న ప్రజలను జగన్ మోసం చేశాడని పల్లా విమర్శించారు. కౌన్సిల్‌లో తన ఎమ్మెల్సీలతో రభస చేయించి, చర్చలకు వచ్చే సమయానికి బయటకు వెళ్లమని తాడేపల్లి నుంచి ఆదేశాలు జారీ చేయడం జగన్ రాజకీయ సంస్కృతికి నిదర్శనమన్నారు.

**ప్యాలెస్‌లో డేటాతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం**

కాగ్ నివేదికను కూడా తప్పుబడుతూ తాడేపల్లి ప్యాలెస్‌లో తయారు చేసిన డేటాను కాగ్ రిపోర్ట్‌గా చూపిస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని పల్లా ఆరోపించారు. ఐదేళ్ల ఆర్థిక విధ్వంసానికి పాల్పడిన జగన్ రెడ్డి ఇప్పుడు కాగ్ నివేదికను వక్రీకరించి తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కాగ్ నివేదికలో చూపిన రూ.81,071 కోట్ల అప్పులో పెద్ద భాగం జగన్ ప్రభుత్వం చేసిన అప్పేనని పల్లా గుర్తుచేశారు. ఆ ఏడాదిలో ఏప్రిల్, మే నెలల్లోనే సుమారు రూ.27,205 కోట్ల అప్పు తీసుకున్నది జగన్ ప్రభుత్వమేనన్నారు. ఐదేళ్లలో రాష్ట్ర అప్పులు దాదాపు రూ.9.74 లక్షల కోట్లకు చేరాయని అధికార గణాంకాలు చెబుతున్నాయని తెలిపారు. ఆర్బీఐ ద్వారా రూ.4.38 లక్షల కోట్లు, కార్పొరేషన్ల ద్వారా రూ.2.48 లక్షల కోట్లు, పబ్లిక్ అకౌంట్ లయబిలిటీగా దాదాపు రూ.80 వేల కోట్లు తీసుకున్నారని చెప్పారు. కాంట్రాక్టర్లకు, పథకాల పెండింగ్ బిల్లులు మాత్రమే రూ.1.13 లక్షల కోట్లు, ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.21,980 కోట్లు, సివిల్ సప్లైస్ మరియు పవర్ డిస్కామ్ బాకీలు సుమారు రూ.70 వేల కోట్లు ఉన్నాయని వివరించారు. ఐదేళ్లలో రూ.3 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేశామని చెప్పే జగన్ కార్పొరేషన్ అప్పులు, గ్యారంటీ అప్పుల గురించి మాత్రం మాట్లాడడం లేదన్నారు.

**సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన జగన్ రెడ్డి**

సంక్షేమం పేరిట రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీయడం, అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టడం జగన్ పాలనలో కనిపించిన నిజ స్వరూపమని పల్లా అన్నారు. సంక్షేమం పేరిట అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి కనీసం రోడ్లు కూడా వేయలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదన్నారు. కల్తీ మద్యం విధానంతో ప్రజల ప్రాణాలను సైతం ప్రమాదంలోకి నెట్టిన చరిత్ర జగన్ ప్రభుత్వానిదేనన్నారు."దోచుకో... పంచుకో... తినికో" అనే నినాదాన్ని ప్రభుత్వ విధానంగా మార్చి రాష్ట్రాన్ని దోపిడీ కేంద్రంగా మార్చారని పల్లా తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో భూకబ్జాలకు పాల్పడే నాయకులను పెంచిపోషించి వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేశారని ఆరోపించారు.

**మహిళల భద్రతపై మాట్లాడే నైతిక హక్కు లేదు**

మహిళల సంక్షేమం, భద్రత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని పల్లా అన్నారు. తన సొంత నియోజకవర్గం దగ్గరే మహిళలపై దారుణాలు జరిగినా నిందితులపై చర్యలు తీసుకోలేని పాలన జగన్‌దేనన్నారు. కూటమి ప్రభుత్వంలో మాత్రం మహిళల భద్రతకు పూర్తి ప్రాధాన్యత ఇస్తున్నామని, మహిళలపై దాడులు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**అంగన్వాడీలను మోసం చేసిన వైసీపీ**

అంగన్వాడీ ఉద్యోగుల సంక్షేమం గురించి మాట్లాడే హక్కు కూడా జగన్‌కు లేదని పల్లా అన్నారు. 2014-19 మధ్య అంగన్వాడీల జీతాలను దశలవారీగా పెంచి రూ.11,500 వరకు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబు నాయుడు ప్రభుత్వానిదేనన్నారు. కూటమి ప్రభుత్వంలో 5 వేల అంగన్వాడీ సహాయకులను నియమించామని, 5జీ స్మార్ట్‌ఫోన్లు ఇచ్చామని, గ్రాట్యుటీ పెంచామని చెప్పారు. అంగన్వాడీలు ప్రతిపాదించిన 10 డిమాండ్లలో 9 డిమాండ్లను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. వైసీపీ పాలనలో మాత్రం అంగన్వాడీలను విజయవాడ రోడ్లపై జుట్టు పట్టుకుని లాగించిన ఘటనలను ప్రజలు మరచిపోలేదన్నారు.

**సంక్షోభం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్న చంద్రబాబు**

ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటి, నాయకత్వం అంటే ఏమిటి అనేది బాగా తెలుసని పల్లా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, విశ్వసనీయత వల్లనే రాష్ట్రానికి పెట్టుబడులు వరదలా వస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో పారిపోయిన కంపెనీలు కూడా ఇప్పుడు తిరిగి రాష్ట్రానికి రావడానికి క్యూ కడుతున్నాయని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో ఆర్థిక విధ్వంసం జరిగిన రాష్ట్రాన్ని కేవలం 22 నెలల్లోనే వికాసం దిశగా నడిపిస్తున్న నాయకత్వం చంద్రబాబు నాయుడుదేనని పల్లా కొనియాడారు. ప్రజలు నిజాలను గమనిస్తున్నారని, అభివృద్ధి అంటే ఏమిటి, బాధ్యతాయుత పాలన అంటే ఏమిటి అనేది వారికి స్పష్టంగా అర్థమవుతోందన్నారు. జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో తయారు చేసిన అబద్ధాల డేటాతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేసినా, వాస్తవాలు బయటపడతాయని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవం



**చోడవరం , మార్చి 12 ( మనం న్యూస్ ) :** వైసిపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని చోడవరం కొత్తూరు జంక్షన్ లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద గురువారం ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దివంగత మహా నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి, తదుపరి పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కటింగ్ చేశారు. వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఏడువాక సత్యా రావు, యువజన విభాగం రాష్ట్ర నాయకుడు పుల్లేటి వెంకటేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేచలపు ప్రకాష్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పందిరి శ్రీను, ఎంపీపీ గాడి కాసమ్మ, నియోజకవర్గ మహిళ నాయకురాలు బొగ్గు శ్యామల, మాజీ మండల ప్రెసిడెంట్ డివిఆర్, చోడవరం వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట సత్యనారాయణ( సత్య), జిల్లా నాయకులు ఒరుగంటి నెహ్రూ బాబు, మాజీ మండల అధ్యక్షుడు బొడ్డేటి సూర్యనారాయణ, మండల నాయకులు మొల్లి సోమునాయుడు, చోడవరం వైశ్య విభాగ అధ్యక్షుడు ఉప్పల బాబు, చోడవరం పట్టణ వైఎస్ఆర్సిపి యువజన నాయకుడు గూనూరు రాజు, చోడవరం లీగల్ సెల్ విభాగ అధ్యక్షుడు బొగ్గ చందు, మండల వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ బాబూరావు, పి.ఎస్.పేట వార్డ్ మెంబర్ కోటి, గుమ్మడి శ్రీను, బొంతు రామకృష్ణ, ఆర్మీ సతీష్, కందర్ప శంకర్, ఒరుగంటి గణేష్, వార్డ్ మెంబర్ చిటికెల నాగేష్, సంతోష్, గునూరు రామకృష్ణ, క్రాంతి గోవింద్, మరియు మండల చోడవరం పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు స్టేట్ నామినేట్ పోస్ట్ నాయకులు జిల్లా నామినేటెడ్ పోస్ట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా పని చేయాలి

**ఒకటి తరువాయి**

**అనకాపల్లి / అమరావతి , మార్చి 12 ( మనం న్యూస్ ) :** అమరావతిలో నిర్వహించిన రెండవ రోజు 6వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ కృష్ణన్, జిల్లా ఎస్పీ శ తుహిన్ సిన్హా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు పోలీస్ అధికారులకు పాలన, పెట్టుబడులు పర్యాటక రంగాల అభివృద్ధిపై కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షించాలని ఆదేశించారు.పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కలుషిత పాలు, బాణసంచా ప్రమాదాలు వంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా కలెక్టర్లు, ఎస్పీలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి సూచనల మేరకు అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఉన్న అవకాశాలను మెండుగా వాడుకోవాలని, పెట్టుబడిదారులకు అవసరమైన భూ కేటాయింపులు మరియు అనుమతులను వేగవంతం చేయాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. ప్రజలకు మరింత చేరువయ్యేలా క్షేత్రస్థాయి పర్యటనలను ముమ్మరం చేయనున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు మరియు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు పాల్గొన్నారు.

# 30 మందితో రైతు సంఘం మండల మహాసభ

**గొలుగొండ , మార్చి 12 ( మనం న్యూస్ ) :** గొలుగొండ మండలం జోగంపేట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల మహాసభ 30 మందితో జరిగింది జోగంపేట సుద్దలపాలెం కొత్తపాలెం దొండాడ గ్రామాల నుంచి రైతులు వచ్చారు ఈ మహాసభను ఉద్దేశిస్తూ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్వీ నాయుడు మాట్లాడుతూ రైతు సంఘం సీనియర్ నాయకులు చాపిరెడ్డి నారాయణమూర్తి రైతులు పండించే అన్ని పంటలకు మద్దతు ధర అమలకు పార్లమెంట్లో మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలని రైతులు వ్యతిరేకించే విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలని వి బి జి రా జీ ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని పాత చట్టాన్ని కొనసాగించాలి 200 రోజులు పని కల్పించా లని రోజుకివేతనం 600 రూపాయలు ఇవ్వాలని జీడి పంట పండించే రైతులకు బీమా అమలు చేయాలని కేజీ జీడి పిక్కలు 200 రూపాయలు ఇవ్వాలని జీడి పిక్కలు 80 కేజీలు బస్తా 18000




మద్దతు ధర ఇవ్వాలని రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మన దేశానికి రైతాంగానికి నష్టకరమైన భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందాలు వలన భారతదేశం నిండి అమెరికా దిగుమతి చేసుకొనే వ్యవసాయ ఉత్పత్తుల ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధ ఆపాలి ప్రాణాలు కాపాడాలని మన వ్యవసాయాన్ని దెబ్బతీస్తున్న అమెరికా భారత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది రైతు సంఘం మండల కమిటీ ఏర్పడిందిఈ కార్యక్రమంలో గొర్లి శివ నారాయణ లక్ష్మణ్ కృష్ణ మల్లేష్ రాము వీర్రాజు పాల్గొన్నారు

# విద్యార్థుల పోరాటంతో స్పందించిన అధికారులు!

మనం దినపత్రిక ఎఫెక్ట్

## బీసీ వసతి గృహ సిబ్బంది బదిలీ!


మీ సమస్యను మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి

మనం
ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాలు
బుధవారం 11 మార్చి 2026 పేజీలు : 12

బీసీ బాలికల వసతి గృహంలో
అక్రమాలు !?

- చాలీచాలని భోజనం
- అడిగితే అసభ్యకర సమాధానం!?
- అమలు కానీ మెనూ!?
- అడిగిన విద్యార్థులపై దాడి!?
- వర్కర్లదే పెత్తనం ! ??
- పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు..



అనకాపల్లి /చీడికాడ , మార్చి 12 ( మనం న్యూస్ ) : వసతి గృహంలో నాణ్యమైన భోజనం అందించాల్సిన వర్కర్లు తమ అక్రమార్జనకు విద్యార్థులను బలి చేస్తూ గత కొన్నేళ్లుగా మెనూ అమలు చేయకపోవడంతో తప్పని పరిస్థితుల్లో బాలికలు పోరుబాట పట్టి వర్కర్ల అక్రమాలకు చెక్ పెట్టారు. ఈ అరుదైన సంఘటన అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలో చోటుచేసుకుంది. చీడికాడ మండల కేంద్రంలో గల బీసీ వసతి గృహంలో సుమారు 120 మంది బాలికలు వసతి పొందుతూ చీడికాడ ఉన్నత పాఠశాల, మంచాల ఆదర్శ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ వసతిగృహ వార్డెన్ ఇన్చార్జి కావడంతో వర్కర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా మార్చుకొని చాలీచాలని కూర పెడుతూ, మెనూ అమలు చేయక పోగా, బాలికలపై చీదరించుకుంటున్నారు, వృత్తి అయిన అమ్మాయి వసతి గృహానికి వస్తే చీర పళ్ళు స్వీట్స్ గాజులు, నగదు తాంబూలం ఇవ్వాల్సిందే. అది వసతి గృహ సిబ్బంది అందరికీ. దీంతో విసుగెత్తిన బాలికలు తమ తల్లిదండ్రులకు తెలపడంతో వారు పీజీఆర్ఎస్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం మనం దినపత్రిక ప్రతినిధికి సమాచారం అందించడంతో మొత్తం



వివరాలు పత్రికలో ప్రచురించి బయట ప్రపంచానికి తెలియజేయడమే కాకుండా ఉన్నతాధికారులకు సైతం తెలియజేయడంతో అధికారులు పరుగులు పెట్టి వసతి గృహాన్ని పరిశీలించి సమస్యను తెలుసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అయినప్పటికీ మెనూ అమలు చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం ప్రదర్శించారు. దీంతో మరుసటి రోజు సైతం మనం దినపత్రికలో కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో స్పందించిన ఉన్నతాధికారులు తక్షణమే మరలా వసతి గృహానికి వచ్చి విద్యార్థులతో చర్చించి వెంట వెంటనే ముగ్గురు వర్కర్లు, వార్డెన్ ను బదిలీ చేస్తూ వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో విద్యార్థినిలు విద్యార్థినిల తల్లితండ్రులు మనం దినపత్రికకు అభినందనలు తెలిపారు.

## చింతపల్లిలో ఘనంగా వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం

చింతపల్లి , మార్చి 12 ( మనం న్యూస్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సేవ చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా పేదలు, రైతులు, గిరిజనులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పార్టీ పనిచేస్తోందని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి చేరాయని చెప్పారు. విద్య, వైద్యం, రైతు సంక్షేమం, మహిళల



సాధికారత వంటి రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని వారు పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్‌పీటీసీ సభ్యులు పోతురాజు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పాంగి గణబాబు, మోరి రవి, సర్పంచ్ దురియా పుష్పలత, జల్లి సుధాకర్, హోలియా రాణి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జి.మాడుగుల మండలంలో దెబ్బతిన్న 132 విద్యుత్ స్తంభాల మార్పు

**- విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ**

జి.మాడుగుల , మార్చి 12 ( మనం న్యూస్ ) : మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ మార్పు తోంది. మొత్తం 132 విద్యుత్ స్తంభాలను దశలవారీగా మార్చినట్లు ఆ శాఖ ఏఈ వెంకటరమణ తెలిపారు. గ్రామాల వారీగా మార్పు చేపట్టిన స్తంభాలు ఇలా ఉన్నాయి: ఉరుము, గెమ్మెలి గ్రామాల్లో తలా 6, పెదలంకలో 3, రచ్చపల్లిలో 7, ఎం.నిట్టపుట్టులో 4, రోలంగిపుట్టులో 3, మత్స్యపురంలో 8, అన్నం సింగిలో 7, గెద్దరాయిలో 4, వెన్నెలలో 4, ఎస్.పెదబయలులో 7, చిలకమామిడిలో 5, వనబంగి పాడులో 4, దబ్బగరువులో 4, బూరుగుబండలో 2, కొత్తకొండల్లో 1, చుట్టుమెట్టలో 7, నేరేడువలసలో 3, గుండాలగరువులో 6, ఎంఆర్వో కాలనీలో 3, గంగాదేవిగుడిలో 5, రాళ్లపుట్టులో 3, గదుత్తూరులో 2, గొందిపల్లిలో 2, వి.కోడపల్లిలో 1, భీరం లో 1, పినజాగేరులో 5, వరిగెలపాలెంలో 7, వుడపాలెంలో 5, అలగంలో 7 స్తంభాలు మార్చామన్నారు. ఈ పనులు పూర్తయ్యిందని, గ్రామాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడిందని అధికారులు తెలిపారు.

## లింగంపేట గ్రామంలో నూకాలమ్మ తల్లి గరగల ఊరేగింపు ప్రారంభం

గొలుగొండ , మార్చి 12 ( మనం న్యూస్ ) : గొలుగొండ మండలం లో లింగంపేట గ్రామంలో నూకాలమ్మ తల్లి గరగల ఊరేగింపు ఈరోజు భక్తి శ్రద్ధల మధ్య ప్రారంభమైంది. ఆలయ కమిటీ చైర్మన్ వరలక్ష్మికొండలరావు ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో



పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయ బద్ధంగా గరగల ఊరేగింపును ప్రారంభించారు. భక్తి గీతాలు, మంగళ వాయిద్యాల మధ్య ఊరేగింపు గ్రామ వీధుల గుండా గొలుగొండ జోగంపేట గ్రామం వరకు ఊరేగింపు నిర్వహించారు

## టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

ఆనందపురం , మార్చి 12 ( మనం న్యూస్ ) : ఆనందపురం మండలం శిర్లపాలెం గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో 10 వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు వారికి అవసరమైన సామాగ్రిని అందజేసిన భీమిలి నియోజకవర్గ టీఎన్ఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బూర్ల వికాస్ కుమార్(అంజి). ఈ కార్యక్రమం లో స్కూల్ కమిటీ చైర్మన్ కోరాడ గౌరి,గ్రామ సర్పంచ్ సిర్ల అప్పల



నాయుడు,మాజీ సర్పంచ్ బూర్లె రమణ,ఉప సర్పంచ్ గుసిడి అప్పలరాజు, పాఠశాల హెచ్ఎం శారద మరియు పాఠశాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లాసేరు మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



**డుంబ్రిగుడ , మార్చి 12 ( మనం న్యూస్ ) :** మండలం లోని తూటంగి పంచాయతీ పరిధిలో గల లాసేరు గ్రామంలో గురువారం పీపుల్స్ హెల్త్ సొసైటీ సౌజన్యంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామంలోని నిర్వహించిన వైద్య శిబిరానికి ఆ గ్రామ ప్రజలతో పాటు పంచాయితీ పరిధిలో గల పలు గ్రామాల నుంచి పలు రకాల వ్యాధులతో బాధలు పడుతున్న గిరిజనులు మహిళలు అలాగే చిన్నారులు శిబిరానికి హాజరై వైద్యాధికారి ఎం. విజయ భాస్కర్ ద్వారా చికిత్సలు అందించుకుని అవసరమైన మందులను తీసుకున్నారు. అనంతరం ఈ శిబిరానికి హాజరైన జరిగిన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ సుదూర ప్రాంతం మారుమూల గ్రామాల లో గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉచితంగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఏ. ఎస్.స్వామి, హెచ్.వి. టి. పద్మ. హెచ్ ఓ. రోషిణి. ఎంపీహెచ్ఈఓ సన్యాసిరావు. హెల్త్ అసిస్టెంట్. లోవ రాజు, సంజీవరావు, గిరిజన సంఘం నాయకులు, వి అచ్యుత రావు, వి బోనేశ్వరవు, కె సత్తిబాబు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్సిపి 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ముంచంగిపుట్టు , మార్చి 12 ( మనం న్యూస్ ) :** ముంచంగిపుట్టు కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి లో దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మా రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్సిపి 16 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ,పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి హాజరయ్యారు. ముందుగా దివంగత మహా నేత డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగరవేశారు. కేక్ కటింగ్ నిర్వహించి జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందాలని ఆనాడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీని స్థాపించి అధికారం చేపట్టి పేద ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందించారన్నారు. గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చి ప్రజల వద్ద పాలన అందించి ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో ప్రజలకు చేరువ కావాలని పార్టీ కార్యకర్తలు నాయకులు అందుకు శ్రమించి పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ గౌరవ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ ఉపాధ్యక్షురాలు, సిరగం భాగ్యవతి వైసిపి పార్టీ ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామపంచాయతీ కమిటీ సభ్యులు, అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతంగా నిర్వహించారు.

## చింతపల్లి గ్రామంలో ఇంటి పన్ను వసూళ్లపై జిల్లా పంచాయతీ అధికారి పర్యటన



**చింతపల్లి , మార్చి 12 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చింతపల్లి గ్రామంలో ఇంటి పన్ను వసూళ్లపై జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల్లో పర్యటిస్తూ ప్రజలను కలుసుకొని ఇంటి పన్నులు మరియు ఇతర బకాయిలను తక్షణమే గ్రామపంచాయతీకి చెల్లించాలని సూచించారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రతి గ్రామస్థుడు సహకరించాలని ఆయన కోరారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన బకాయిలు కూడా గ్రామపంచాయతీకి వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. పన్నులు సకాలంలో చెల్లిస్తే గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు చేయడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి పంచాయతీ కార్యదర్శి ఎం. వెంకట్రావు, గుమస్తా అంబేద్కర్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి



**తగరపువలస , మార్చి 12 ( మనం న్యూస్ ) :** ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూషన్ అఫ్ మెడికల్ సైన్సెస్, సంగివలస వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులకు గురువారం కళాశాల ప్రాంగణం లో డా.ఎన్టిఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈఏఎస్ఈ (ఎమోషనల్ అసెస్మెంట్ అఫ్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేటర్స్) – ఏపీ ట్రైనర్లు ఆత్మ హత్యల నివారణ అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి చిన్న చిన్న విషయాలకు ఆందోళన చెందకుండ ధైర్యంగా ఒత్తిడిని ఎదుర్కోవాలని మరియు వైద్య విద్యార్థులు సమాజానికి ఆదర్శంగా ఉండాలి అని సూచించారు. ఈఏఎస్ఈ (ఎమోషనల్ అసెస్మెంట్ అఫ్ స్టూడెంట్స్ బై ఎడ్యుకేటర్స్) – ఏపీ ట్రైనింగ్ డైరెక్టర్ నెల్సన్ వినోద్ మోజెస్ మరియు సంగీత మాట్లాడుతూ వైద్య విద్యలో చేరిన ప్రతి విద్యార్థి ఒత్తిడిని సున్నితంగా ఎదుర్కొని, వారి వైద్య విద్యని విజయవంతంగా పూర్తి చేసి సమాజానికి సేవలు అందిచాలని వివరించారు. ఈ ట్రైనింగ్ కోసం ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూషన్ అఫ్ మెడికల్ సైన్సెస్, సంగివలస వైద్య కళాశాలని ఎంచుకున్నందుకు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ. భాగ్యలక్ష్మి ఈ ఈఏఎస్ఈ డైరెక్టర్ డా. అపర్ణ ఉప్పలకు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో డా. కే. నరేష్, డా. ఎస్.ఎస్.కే. ప్రకాష్, డా. కే. విజయ, డా. రేఖా దత్, డా. పి. హిమకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోర్స్ ట్రైనర్లు నెల్సన్, సైకాలజిస్ట్ డా. సంగీత లను డా. ఏ. భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ పుష్పగుచ్చం మరియు శాలువా తో సత్కరించారు.

# మూలకు చేరిన బోర్ వెల్ మరమ్మతులు చేపట్టాలి

- వేసవికి ముందే తాగు నీటి సమస్యలు పరిష్కరించాలి
- ఎపి కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ మెంబర్ చిన్నస్వామి



**డుంబ్రిగుడ , మార్చి 12 ( మనం న్యూస్ ) :** డుంబ్రిగుడ మండల కేంద్రంలో మూడు సంవత్సరాలుగా పాడై ఉన్న మంచి నీటి బోర్ వెల్‌ను వెంటనే మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఎపి కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఉన్న మంచి నీటి బోర్‌వెల్ మూడు సంవత్సరాలుగా పాడైపోయి మరమ్మత్తులు చేయకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ పక్కన ఉన్న బోర్‌వెల్‌ను గురువారం ఆయన స్వయంగా పరిశీలించి, మూడు సంవత్సరాలుగా అది పనిచేయకపోవడం వల్ల అంగన్వాడీ చిన్నారులు, మహిళలు, వృద్ధులు, స్థానిక గ్రామస్తులు తాగునీటి కోసం తీవ్రంగా అవస్థలు పడుతున్నారని అన్నారు. మంచి నీరు ప్రతి మనిషికి అత్యంత అవసరమైన ప్రాథమిక హక్కు అని పేర్కొంటూ, ఇంత కీలకమైన సమస్యపై ఇప్పటివరకు ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించకపోవడం చాలా దురదృష్టకరమని విమర్శించారు. ప్రత్యేకంగా మండల కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉంటే మారుమూల గిరిజన గ్రామాల్లో పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తాగునీటి కోసం గిరిజనులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి మూలకు చేరిన బోర్‌వెల్‌ను తక్షణమే మరమ్మత్తు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. అలాగే వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని అన్ని గ్రామాల్లో బోర్‌వెల్లు, పైపులైన్లు, ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు తుడుము అభిషేక్ పాల్గొన్నారు.

## దారకొండలో ఘనంగా వైఎస్సార్సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం



**గూడెంకొత్తవీధి , మార్చి 12 ( మనం న్యూస్ ) :** మండలంలో దారకొండ గ్రామంలో వైఎస్సార్సీపీ పంచాయతీ కమిటీ అధ్యక్షుడు పిల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పంచాయతీ సర్పంచ్ నడిగట్ల రాజు హాజరై పార్టీ ఆవిర్భావం, లక్ష్యాలు మరియు ప్రజా సంక్షేమానికి చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడి రామన్న, సీనియర్ నాయకులు జి. రామయ్య, ఆర్. మోహనరావు, పి. జగన్నాధం, వి. చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే గుమ్మిరేవుల సర్పంచ్ ఎం. కమలమ్మ సహా అధిక సంఖ్యలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం సందర్భంగా స్థానిక ఆసుపత్రిలో ఉన్న బాలింతలకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జీకేవీధిలో ఘనంగా వైసీపీ 16వ ఆవిర్భావ వేడుకలు

**గూడెంకొత్తవీధి , మార్చి 12 ( మనం న్యూస్ ) :** మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని ప్రశంసిస్తూ పార్టీ విజయాలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ, అభివృద్ధి



పథకాలు అమలు చేసి ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చారని పేర్కొన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిందన్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర మాట్లాడుతూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసంతో ఎదిగిన పార్టీ అని తెలిపారు.గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి బొబ్బిలి లక్ష్మణ్,వైస్ ఎంపీపీ లోత దేముడు, వైకాపా మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్, ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, సర్పంచులు కుందేరి రామకృష్ణ, వీరేంద్ర ప్రసాద్, బొబ్బిలి లక్ష్మి, ఉప సర్పంచ్ కొర్ర రాంబాబు,ఎంపీటీసీలు కొర్ర రాజులమ్మ, వెుట్టడం సత్య నారాయణ, పోతురాజు కృష్ణమూర్తి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణ, మండల సోషల్ మీడియా అధ్యక్షులు పాతూను లక్ష్మణ్, వార్డు సభ్యులు అరికట ఆంజనేయులు, సూపర్ ఎంపీపీ బోయిన వెంకట్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమం సందర్భంగా పార్టీ నాయకులు ఐక్యతతో పనిచేసి భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# పనస పిందేలకు భలే గిరాక్..!

**- కిలో పనస పిందె రూ 40 పైనే..!!**
**- ఆదాయం పొందుతున్న గిరిజనులు**

**దుంబ్రిగుడ , మార్చి 12 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతంలో లభ్యమయ్యే పనస పిందెలకు మంచి గిరాకీ లభిస్తుంది. ప్రస్తుతం పనస పిందెలు కిలో రూ.40 నుంచి రూ.60 వరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం గిరిజన ప్రాంతంలో పనస పిందెలు దిగుబడికి వచ్చే సీజన్ ప్రారంభమైంది. దీంతో గిరిజన ప్రాంతంలోని గిరిజనులు కొందరు సమీప అటవీ ప్రాంతంలో వెళ్లి పనస పిందెలను సేకరించి తీసుకువస్తారు. అవి కూడా సన్నని సుమారు 2 కిలోల బరువు ఉండి పొడవుగా ఉండే పిందెలు మాత్రమే సేకరిస్తారు. వాటికి మాత్రమే మంచి ధర లభిస్తుంది. అదే పెద్ద పెద్ద పనస కాయలకు మాత్రం తక్కువ ధరతో వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో గిరిజనులు కొంత ఆదాయం పొందుతున్నారు. ఏది ఏమైనా పనస





పిందెలకు మరింత ధర పెరిగితే ఇంకా ఆదాయం లభిస్తుందని గిరిజనులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

# గీతం దంత కళాశాలలో "బాసల్ ఇంప్లాంటాలజీ" పై వర్క్‌షాప్

**భీమునిపట్నం , మార్చి 12 ( మనం న్యూస్ ) :** గీతం దంత కళాశాల మరియు ఆసుపత్రి లోని ఓరల్ అండ్ మాక్సిల్లో ఫేషియల్ సర్జరీ, పెరియోడాంటిక్స్ మరియు ప్రోస్తోడాంటిక్స్ విభాగాలు సంయుక్తంగా మార్చి 10 నుంచి 12వ తేదీ వరకు "బాసల్ ఇంప్లాం టాలజీ" పై మూడు రోజులగా నిర్వహిస్తున్న వర్క్‌షాప్ విజయవం తంగా గురువారం ముగిసింది. ఈ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (డిసిఐ) మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత రాష్ట్ర డెంటల్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. వైద్యులకు, వైద్య విద్యార్థులకు కినికల్ నైపుణ్యాలను మెరుగు పరచడానికి



ఈ తరహా వర్క్‌షాప్‌లు అవసరమని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌లో గీతం దంత వైద్యులు,పిజీ విద్యార్థులు మరియు అధ్యా పకులు కలిపి సుమారు 70 మంది ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాసల్ ఇంప్లాంటాలజీలో మెళకువలు మరియు ప్రయోగాత్మక శిక్షణ పొందడం ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశ్యం అని గీతం దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరసింహరావు తెలిపారు. కార్యక్రమంలో జిమ్సర్ ప్రోవైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ బి. గీతాంజలి, సింప్లాడెంట్ సంస్థకు చెందిన ప్రముఖ ఇంప్లాంటా లజిస్టులు డాక్టర్ వివేక్ గౌర్, డాక్టర్ లీలా కృష్ణ రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించారు. గీతం దంత వైద్యులు డాక్టర్ ఎమ్.సతీష్, డాక్టర్ కె.రాజా వెంకటేష్‌మూర్తి, డాక్టర్ కరుణాకర్ షెట్టి తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి తనిఖీ చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్



**ముంచంగిపుట్టు , మార్చి 12 ( మనం న్యూస్ ) :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మెంబర్ కిల్లో సాయిరామ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల కు సరిగ్గా వైద్యం అందుతుందా లేదా అని, అక్కడ సదుపాయాలు సరిగ్గా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కొన్న అనంతరం వైద్యులతో కలిసి ఏరియా ఆసుపత్రిలో ఉన్నా ముఖ్యమైన సమస్యలు అడిగి తెలుసుకోన్నారు. ఆసుపత్రిలో ఉన్నా ప్రధాన ముఖ్యమైన సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకునీ వెళతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిల్లో సన్యాసమ్మ (టిడిపి మండల అధ్యక్షురాలు)కిల్లో బలరామ్,కూడా భూషణ్ రావు , నీలకంఠం పాత్రో, రఘునాథ్, కిముడు శాస్త్రి బాబు,మండి భీమన్న, చెండా రమేష్, పూజారి లక్ష్మీపతి, ముంచంగిపుట్టు ఎస్ఐ కిరణ్ రెవెన్యూ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది లు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య

**ఆనందపురం , మార్చి 12 ( మనం న్యూస్ ) :** మనస్థాపంతో ఓయువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మధురవాడ శివశక్తినగర్ రోడ్డు లోని గణేష్ నగర్ లో చోటు చేసుకుంది పోలీసుల కథనం ప్రకారం చింతపల్లికి చెందిన తాడి ప్రవీణ్ కుమార్ (27) గత ఆరేళ్లుగా మధురవాడ లో సంతోషి అనే మహిళతో సహజీవనం కొనసాగి స్తున్నాడు స్థానిక టెలికాం కార్యాలయంలో సెక్యూరిటీ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రవీణ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. సమాచారం అందుకున్న పి.ఎం.పాలెం సిఐ జి.బాలకృష్ణ ఆదేశాలతో ఎస్.ఐ. జి సంతోష్,సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. సంతోషి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు



కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దామనపల్లి సచివాలయంలో ఆధార్ సేవలు ప్రారంభం

**- పంచాయతీ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ రామకృష్ణ**



**గూడెంకొత్తవీధి , మార్చి 12 ( మనం న్యూస్ ) :** మండలంలో దామనపల్లి గ్రామ సచివాలయంలో ఆధార్ సేవలను గురువారం ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించి సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ పంచాయతీతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఆధార్ నమోదు, ఆధార్ అప్డేట్, మొబైల్ నెంబర్ లింక్ వంటి సేవలను ఇకపై సచివాలయంలోనే సులభంగా పొంద వచ్చని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పంచాయతీలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై వార్డు సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించి అవసరమైన తీర్మానాలు చేశారు. గ్రామాభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను త్వరితగతిన అమలు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, ఉప సర్పంచ్ చిలకమ్మ, వార్డు సభ్యులు మోహన్ రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లి భూ వివాదంపై మండల స్థాయి సమావేశం

**గూడెంకొత్తవీధి , మార్చి 12 ( మనం న్యూస్ ) :** మండలంలో తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసిల్దార్ అన్నాజీరావు ఆధ్వర్యంలో దేవరాపల్లి గ్రామానికి సంబంధించిన భూ వివాదంపై మండల స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. దేవరాపల్లి గ్రామానికి చెందిన కిల్లో దనుంజయ్ కొర్ర భాగీరథి, కిల్లో దనేష్ మధ్య ఉన్న భూ వివాదాన్ని ఈ సమావేశంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత భూమికి త్వరలో సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించనున్నట్లు అధికారులు తెలిపారు. తదుపరి విచారణ కోసం



కేసును వచ్చే వారానికి వాయిదా వేస్తూ, సర్వే నివేదిక ఆధారంగా తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. సమావేశానికి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణబాబు హాజరై సమస్యపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే దేవరాపల్లి గ్రామ సర్పంచ్ బుజ్జిబాబు,మొట్టడం రాజుబాబు గ్రామ పెద్దలు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. భూ సమస్యలను చట్టపరంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# స్పందించిన ఎమ్మెల్యే వసతిగృహ నిర్మాణానికి చర్యలు



**అనకాపల్లి / చీడికాడ , మార్చి 12 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహంలో నెలకొన్న సమస్యలపై గత రెండు రోజులుగా వరుస కథనాలు ప్రచురితం కావడంతో స్పందించిన మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి గురువారం చీడికాడ వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థినిలతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సొంత భవనం లేకపోవడంపై ఆరా తీశారు. గతంలో బీసీ కాలనీలో భవనం మంజూరు అయిందని, ఇరిగేషన్ శాఖ ఈఈ ఎలుగుబంటి సూర్యనారాయణ అవకతవకలతో ఆ భవనం నిలిచిపోయిందని , ప్రస్తుతం శిథిలావస్థకు చేరిందని తెలపడంతో ఎమ్మెల్యే భవనాన్ని పరిశీలించారు. ఈ భవన పరిస్థితులను ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలింపజేయించి గోడలు తొలగించి నిర్మించాల లేక పూర్తిగా తొలగించి నిర్మించాలని తెలుసుకొని త్వరలో సొంత భవనం కల్పించేందుకుగాను తీసుకుంటామన్నారు. ఏది ఏమైనా 40 లక్షలతో వసతి గృహ భవనం నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చీడికాడ పిహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

**అనకాపల్లి / చీడికాడ , మార్చి 12 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లాలోని చీడికాడ మండలంల గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలికల ఆరోగ్య రక్షణ కోసం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ కురచా జయమ్మ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చీడికాడ సర్పంచ్ గాలి సామలమ్మ, కూటమి నాయకులు ముసిలి నాయుడు, బాలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్యామ్ సుందర్ రావు మాట్లాడుతూ బాలికలను సర్వికల్ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం





చేసుకొని తమ కుమార్తెలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ మురళి కృష్ణ మాట్లాడుతూ 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించబడుతుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ సర్వికల్ క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అర్హులైన బాలికలకు వ్యాక్సిన్ అందిస్తామని వివరించారు. సిడిపిఓ ఎర్రయమ్మ, సి హెచ్ ఓ యూ ప్రతాప్, ఆశ వర్కర్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.


# ఉగాది రోజు శ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర సమావేశం



**చింతపల్లి , మార్చి 12 ( మనం న్యూస్ ) :** అల్లూరి జిల్లా చింతపల్లి గ్రామ దేవత గా ప్రసిద్ధి గాంచిన శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర నిర్వహణకు తేదీలు నిర్ణయించేందుకు ఉగాది రోజున సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త సుర్ల అప్పారావు తెలిపారు. ఈ మేరకు ఈ నెల 19 న ఉగాది పర్వదినం సందర్భంగా సాయంత్రం మూడు గంటలకు స్థానిక ముత్యాలమ్మ ఆలయం వద్ద ఈ సమావేశం జరుగుతుందని ఆయన గురువారం వెల్లడించారు. ప్రతి ఏటలాగే ఈసారి కూడా గ్రామస్థుల సమక్షంలో జాతర తేదీలను నిర్ణయించే ఆనవాయితీ కొనసాగుతుందని పేర్కొన్నారు. జాతర నిర్వహణ విజయవంతం కావాలంటే గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధికారులతో పాటు ముత్యాలమ్మ అమ్మవారి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. అలాగే జాతర నిర్వహణలో సహకరించే పోలీసులు, పాత్రికేయులు కూడా సమావేశానికి విచ్చేసి జాతర విజయవంతానికి తోడ్పడాలని ఆయన అభ్యర్థించారు. కులమత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ భాగస్వాములై ముత్యాలమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదల తిరుపతిరావు, సుర్ల వీరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ ఇదే..!!

**ఆనందపురం , మార్చి 12 ( మనం న్యూస్ ):** ఏపి పదో తరగతి పబ్లిక్ పరీక్షల టైమ్ టేబుల్ ఇలా ఉంది. ఈనెల 16వ తేదీ సోమవారం నుండి పరీక్షలు ప్రారంభం కానున్నట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఆ షెడ్యూల్ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. 16 : తెలుగు , 18 : హిందీ , 21 : ఇంగ్లీష్, 23 : గణితం, 25 : ఫిజికల్ సైన్స్, 28 : బయోలాజికల్ సైన్స్ , 30 : సోషల్.. పరీక్ష కాలం. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు ఎగ్జామ్



లేని రోజున స్కూల్ కి హాజరు కావాలి. పరీక్ష రోజున ఎగ్జామ్ సెంటర్ వద్ద ఫేషియల్ హాజరు నమోదు చేయాలి.

# గంజాయి రవాణా కేసులో 9 మంది కి 14సం.ల ఖైదు, లక్ష చొప్పున జరిమాన

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 12 :** విజయనగరం జిల్లా గంట్యాడ పోలీసు స్టేషన్లో 2017 సం.లో నమోదైన గంజాయి కేసులో అరెస్టకాబడిన 9 మంది నిందితులకు 14సం.ల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి లక్ష రూపాయలు జరిమాన విధిస్తూ విజయనగరం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం.మీనాదేవి గురువారం తీర్పు వెల్లడించినట్టు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, తెలిపారు. విజయనగరం జిల్లా గంట్యాడ పోలీసు స్టేషన్ పరిధిలో 2017 ఆగస్టు 23 న గంట్యాడ పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంపై కొటారుబిల్లి జంక్షన్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టగా, బొడ్డవర నుండి 3 వాహనములు వేగంగా వస్తూ, పోలీసులను చూసి కంగారు పడగా, అనుమానంతో మూడు వాహనాలను తనిఖీ చేయగా ఏపి 31 టిజి 7415 బొలేరో వాహనం లో 25 గోని సంచులతో, ఏపి 31 డిఎం 7828 ఎక్స్ యు వి 500 వాహనంలో 4 గోని సంచులతో మరియు ఏపి 35 ఎఇ 4319 స్విఫ్ట్ డిజైర్ వాహనంలో 3 గోని సంచులతో సుమారు 641కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకొని మొత్తం 10మంది నిందితులను అదుపు లోకి తీసుకొని,మూడు వాహనా లను స్వాధీనం చేసుకున్నారన్నారు. అప్పటి గంట్యాడ ఎస్ఐ పి.నారా యణరావు కేసు నమోదుచేసా రన్నారు. అనంతరం, అప్పటి విజయనగరం రూరల్ సిఐ డి.లక్ష్మణరావు కేసు దర్యాప్తు చేపట్టి నిందితులను అరెస్ట్ చేసి, రిమాండు కు తరలించి,



న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసా రన్నారు. ఈ కేసు విచారణలో నిందితులు (ఎ-1) ఎఎస్ఆర్ జిల్లా, అరకు మండలం, లోతేరు గ్రామానికి చెందిన పట్టాసి చంద్రశేఖర్ (35 సం.), (ఎ-2) ఎఎస్ఆర్ జిల్లా, అనంతగిరి మండలం, శివలింగాపురం గ్రామానికి చెందిన శెట్టి ఉమామహేశ్వరరావు అలియాస్ హుస్సేన్ (32 సం.) విజయనగరం జిల్లా ఎస్.కోట మండలంలో నివాసం ఉండేవాడు, (ఎ-3) ఎఎస్ఆర్ జిల్లా, అరకు మండలం, చోలెం గ్రామానికి చెందిన కొర్న మోసెస్ అలియాస్ అలీ (23 సం.), (ఎ-4) ఎఎస్ఆర్ జిల్లా, అరకు మండలం, డుంబ్రిగూడ గ్రామానికి చెందిన మద్యగురు సింహాద్రి (33 సం.), (ఎ-5) విజయనగరం జిల్లా, ఎస్.కోట మండలం, టి.బొడ్డవర గ్రామానికి చెందిన శోభా నాగరాజు (20 సం.), (ఎ-6) ఎఎస్ఆర్ జిల్లా, డుంబ్రిగూడ మండలం, పెద అంజోడ గ్రామానికి చెందిన పంగి సన్యాసిరావు (35 సం.), (ఎ-7) ఎఎస్ఆర్ జిల్లా, అనంతగిరి మండలం, ఎగువబూడి గ్రామానికి చెందిన జన్ని అప్పారావు (34 సం.), (ఎ-8) ఎఎస్ఆర్ జిల్లా, అనంతగిరి మండలం, శివలింగాపురం గ్రామానికి చెందిన దుడ్డు వీరభద్ర రాజు (25 సం.), (ఎ-10) విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం, సత్యనారాయణపురం గ్రామానికి చెందిన మద్దుల శరత్ (25 సం.) లపై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం. మీనాదేవి 14సం.లు కఠిన కారాగార శిక్ష, ఒక్కొకరికి రూ. 1లక్ష జరిమాన విధించారని, జరిమాన చెల్లించడంలో నిందితుడు విఫలమైతే అదనంగా మరో 1సం. సాధారణ జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పోలీసుల తరువున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎం.శైలజ, జి.సత్యంలు సాక్షులను విచారించగా, ఎం.ఖజానారావు పోలీసు వారి తరుపున వాదనలు వినిపించారన్నారు. గంట్యాడ పోలీసు స్టేషన్ కోర్టు మహిళా కానిస్టేబులు డి.రాధిక, సి.ఎం.ఎస్. కానిస్టేబులు కే.త్రినాధ రావు సాక్ష్యులను సకాలంలో హాజరపర్చి నిందితుడికి శిక్షింపబడే విధంగా వ్యహరించారని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ తెలిపారు.(ఎ-9) ఎఎస్ఆర్ జిల్లా, అనం తగిరి మండలం, తొకురు గ్రామా నికి చెందిన గేదెల ధర్మతేజ (21 సం.) కేసు విచారణ సమ యంలో అనారోగ్యంతో మృతిచెం దాడన్నా రు.(ఎ-2) ఎఎస్ఆర్ జిల్లా, అనంతగిరి మండలం, శివలింగా పురం గ్రామానికి చెందిన శెట్టి ఉ మామహేశ్వరరావు అలియాస్ హుస్సేన్ (32 సం.) పై వివిధ జిల్లాల్లో 7 గంజాయి కేసులు ఉ న్నాయని, ఇతనిపై ఎఎస్ఆర్ జిల్లాలో పి.డి.యాక్ట్ ఉందని, విజయనగరం జిల్లాలో ఇతని పై నమోదైన కేసులలో గంజాయి వ్యాపారం వలన సంపాదించిన ఆస్తులు సుమారు రూ.2.5 కోట్ల విలువైన వాటిని జప్తు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.

# ఆర్వీ నగర్‌లో మంచినీటి ట్యాంకు ప్రారంభం

- త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు : సర్పంచ్ సుభద్ర

**గూడెంకొత్తవీధి , మార్చి 12 ( మనం న్యూస్ ) :** మండలంలో ఆర్వీ నగర్ గ్రామంలో జీకేవీధి గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన మంచినీటి ట్యాంకును స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా ప్రారంభిం చారు.గ్రామ ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ట్యాంకును నిర్మిం చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుభద్ర మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పంచాయతీ తరఫున పలు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందిం



చేందుకు అవసర మైన సదుపాయాలను కల్పించడం పంచాయతీ ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు. కొత్తగా నిర్మించిన ఈ మంచినీటి ట్యాంకు ద్వారా ఆర్వీ నగర్ గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యకు కొంతవరకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజులమ్మ, వైసీపీ నాయకుడు ఆంజనేయులు, ఉప సర్పంచ్ రాంబాబు, వైకాపా సీనియర్ నేత కృప,గ్రామ కమిటీ సభ్యులు, వైసీపీ నేతలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన మరిన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు పంచాయతీ కట్టుబడి ఉందని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి : చైర్మన్ ప్రవీణ్ గోపాల్

**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 12 :** వి ఎం ఆర్ డి ఎ కి చెందిన ప్రధాన కళాక్షేత్రాలు, వాణిజ్య సము దాయా లు, కళా వేదికల పరి సరాలు పరిశుభ్రంగా ఉ ంచాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. గురువారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ చిల్డ్రన్ ధియేటర్, గురజాడ



కళాక్షేత్రం పరిసరాలను వి ఎం ఆర్ డి ఎ కార్యదర్శి మురళీ కృష్ణ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కళా వేదికల్లో ప్రభుత్వ కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతున్న సమయంలో పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరాన్ని బట్టి పరిశుభ్రత కోసం సిబ్బందిని పెంచాలని కోరారు. కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఎ కు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్నది వైసిపి ప్రభుత్వమే : మజ్జి చిన శ్రీను జోస్యం

**ఆనందపురం , మార్చి 12 ( మనం న్యూస్ ) :** వైయస్సార్సీపీకి పూర్వ వైభవం రానుందని వైయస్సార్సీపి భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ( చిన్న శ్రీను) అన్నారు.గురువారం ఆనందపురం వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరిచేత్తో సూర్యుడిని ఆపడం ఎంత అసాధ్యమో, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఆపడం కూడా అంతే అసాధ్యమన్నారు. 2029లో మళ్లీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై, జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి ఇప్పటి నుంచే నడుం బిగించాలని పిలుపునిచ్చారు. వైయస్సార్సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చారని ఆయన తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ల కాలం అయినప్పటికీ ఏ హామీ నెరవేరలేదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా చిన్న శీను తన కుమార్తె మజ్జి సిరి సహస్ర (సిరమ్మ)మరియు భీమిలి నియోజకవర్గ పరిశీలకులు, మాజీ శాసనసభ్యులు తైనాల విజయకుమార్ తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి, వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆనందపురం జడ్పిటిసి కోరాడ వెంకట్రావు, మండల వైకాపా వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు,



భీమిలి,పద్మనాభం ఎంపీపీలు వాసు రాజు, రాంబాబు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, మండల పార్టీ ఉపాధ్యక్షులు సినగం దాము, సీనియర్ నాయకులు బోని అప్పలనాయుడు, గండ్రెడ్డి శ్రీనివాసరావు, చందక సూరిబాబు , యువ నాయకులు కోరాడముసలి నాయుడు,ఇల్లాపు వెంకట్ జగన్, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను మోసం చేసిన వ్యక్తికి 20సం. కఠిన కారాగార శిక్ష, జరిమాన

### విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

**విజయనగరం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 12 :** విజయనగరం జిల్లా గరివిడి పోలీసు స్టేషనులో 2024 సం. సెప్టెంబర్ నెలలో నమోదైన పోక్సో కేసులో గరివిడి మండలం, కొండపాలెం గ్రామానికి చెందిన ఒక సీసీఎల్ (18 )కు విజయనగరం పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.12,000/-లు జరిమానా విధించడంతోపాటు, బాధితురాలికి పరిహారంగా రూ. 5 లక్షలను మంజూరు చేయాలని మార్చి 12న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి న వివరాలు ఇలా ఉ న్నాయి.నెల్లిమర్ల మండలం, బొప్పడాం గ్రామానికి చెందిన ఒక 10వ తరగతి చదువుతున్న బాలికను గరివిడి మండలం, కొండపాలెం గ్రామానికి చెందిన ఒక బాల నేరస్తుడు (సీసీఎల్) (18 ) పరిచయం చేసుకొని, ప్రేమ, పెళ్లి పేరుతో మాయమాటలు చెప్పి ఆ బాలికను జిల్లాలో వివిధ ప్రాంతాలకు తీసుకువెళ్ళి అనేక సార్లు శారీరకంగా అనుభవించి, బాలికకు తెలియకుండా దానిని వీడియో తీసి ఆ బాలిక ఇన్స్టాగ్రాం అకౌంటుకు పంపేవాడు. ఒక రోజు ఆ బాలిక ఫోనును ఆమె మేనమామ తీసుకోని చెక్ చేయాగా వీడియోలు బయటపడ్డాయి. ఆ బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు గరివిడి పోలీసు స్టేషను ఎస్ఐ బి.లోకేశ్వరరావు 2024 సెప్టెంబర్ 25 న పోక్సో కేసు నమోదు చేశారన్నారు. అనంతరం చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘువులు కేసు దర్యాప్తు చేపట్టి, సిసీఎల్ ను అదుపులోకి తెసుకొని, జువెనైల్ జస్టిస్ బోర్డుకు తరలించి, న్యాయ స్థానంలో ఇన్ఫర్మేషన్ ఫైల్ చేసారన్నారు. సీసీఎల్ పై నేరారోపణలు రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె.నాగమణి 20 సంవత్సరాలు కఠిన కారా గారం మరియు రూ.12,000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికి పరిహారంగా రూ.5 లక్షల మంజూరు చేస్తూ పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పును వెల్లడించారన్నారు. సీసీఎల్ ను విశాఖపట్నం జువెనైల్ హోముకు తరలిస్తున్నారన్నారు. ఈ కేసులో సీసీఎల్ పై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసుల తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎన్.రామమూర్తి నాయుడు వాదనలు వినిపించారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసి, నిందితుడిని శిక్షించబడే విధంగా సమర్ధవంతంగా పని చేసిన చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘువులు, చీపురుపల్లి సిఐ శంకరరావు, గరివిడి ఎస్ఐ బి.లోకేశ్వరరావు సి.ఎం.ఎస్. హెచ్సి సిహెచ్.రామకృష్ణ, కోర్టు కానిస్టేబులు జి.ఎల్.నాయుడు,; ఎఎస్ఐ రమణ, స్పెషల్ పిపి ఎస్.రామమూర్తి నాయుడులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. పోక్సో కేసులలో శిక్షలు పరంగా రాష్ట్రంలో విజయనగరం జిల్లా ప్రధమ స్థానంలో ఉందని, మైనర్ బాలికలు మరియు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మరోసారి రుజువు అయిందని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, తెలిపారు. బాలికలు వారి భవిష్యత్తు మీద దృష్టి సారించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పే మోసగాళ్ళ మాటలునమ్మి మోసపోయి జీవితం నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేసారు.

# ఆపరేషన్ "వజ్రప్రహార్"

## - అనకాపల్లి సబ్ డివిజన్ లో "మెగా కార్డన్ అండ్ సర్చ్ "



**అనకాపల్లి , మార్చి 12 ( మనం న్యూస్ ) :** డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఆదేశముల మేరకు ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ , గోపీనాథ్ జెట్టి విశాఖపట్నం రేంజ్ ఐ జి పి, పర్యవేక్షణలో,అనకాపల్లి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, తుహిన్ సిన్హా పర్యవేక్షణలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,ఎం.శ్రావణి ఆధ్వర్యములో అనకాపల్లి టౌన్ , అనకాపల్లి టౌన్ ట్రాఫిక్, అనకాపల్లి రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్లకు చెందిన సి. ఐ. లు, ఎస్. ఐ. లు, సిబ్బంది, ఈగల్ టీం, స్పెషల్ పార్టీ మొత్తం 115 మంది తో ఎస్డిపిఓ అనకాపల్లి వారి ఆధ్వర్యములో ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా, అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏఎంసి కాలనీ, చేపల బజార్, విజయరామరాజుపేట లో గురువారం మెగా కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ విస్తృతంగా నిర్వహించబడింది. రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా మరియు సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి.ఈ మెగా కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ను ఎం వీ.శ్రావణి ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ టీమ్లు



కలిసి ఏఎంసి కాలనీ లోగల గృహ సముదాయాలు , పాడుబడిన ఇల్లు, ఇతర ప్రదేశాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గతంలో గంజాయి కేసులలో ప్రమేయం ఉన్నటువంటి ముద్దాయిల ఇంటిల్లో పోలీసులు సోదాలు నిర్వహించారు.ఈ కార్డన్ డ సెర్చ్ ఆపరేషన్లో భాగంగా మొత్తం 14 మంది పోలీసు అధికారులు మరియు 90 మంది సిబ్బంది పాల్గొని కాలనీ లో ఇల్లులను, వ్యక్తులను తనిఖీచేశారు, వాహనాలను తనిఖీ చేసి రికార్డ్స్ లేని 09 మోటార్ సైకిళ్ళు ను స్వాధీన పరచుకొన్నారు. నిమ్మకాయల జ్యోతి సూర్య ప్రభాకర్ ఏ జ్యోతి అనే ఆసామి ఇంటి వద్ద నుండి 03 కేజీ ల గంజాయి మూటను , దొడ్డి తిమోతి ఏ ఆది ఇంటి వద్ద 04 కేజిల గంజాయిని , అదే విధముగా మల్లంపర్తి గణేష్ ఏ రామ్స్ సన్ ఆఫ్ చిన్నారావ్ అను వాని ఇంటి వద్ద డ్రగ్ ఇన్స్పెక్టర్ సమక్షములో మెఫెంట్రిమిన్ సల్ఫేట్ ఇంజక్షన్ బాటిల్స్ ను స్వాధీనపరుచుకున్నారు..ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 మరియు 100 కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రజలతో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ" నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు.

# చిత్రలేఖన విద్యార్థులకు పథకాలు ఉపాధ్యాయునికి సన్మానం

**రాజవొమ్మంగి , మార్చి 12 ( మనం న్యూస్ ) :** రాజవొమ్మంగి మండలం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పథకాలు,ఉపాధ్యాయునికి పాఠశాల సిబ్బంది సన్మానం నిర్వహించారు.వివరాల్లోకి వెళితే ఇటీవల ఫిబ్రవరి 28 2026. 13 వ జాతీయ యూత్ మరియు చిల్డ్రన్స్ ఆర్ట్ కాంపిటీషన్ విజయవాడ డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ అకాడమీ ఫైన్ ఆర్ట్స్ ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్ర లేఖన పోటీల్లో పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఏడుగురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించారనీ,ఐదుగురు వెండి పతకాలు గెలుపొందారనీ డ్రాయింగ్ టీచర్ మిరియాల కొండబాబు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఎ ఆదిలక్ష్మీ అధ్యక్షతన పాఠశాల పి ఎం సి ఛైర్మన్ మరిచర్ల శ్రీనివాస్ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ అకాడమీ వారు విద్యార్థులకు చిత్రలేఖనం లో మంచి ప్రతిభ చూపే విధంగా తీర్చిదిద్దిన చిత్రలేఖన ఉపాధ్యాయుడు మిరియాల కొండబాబు కు బాల ప్రోత్సాహక అవార్డ్ 2026 ను అందజేసారు.ఈ అవార్డ్ ను హెచ్ ఎం మరియు,పిఎంసి కమిటీ చైర్మన్ చిత్రలేఖన ఉపాధ్యాయునికి అందించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మన పాఠశాలకు చిత్రలేఖనంలో జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం చాలా అభినందనీయమనీ అన్నారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థుల్లో 1 ఎస్ రామప్రసన్న 7వ తరగతి .సి హెచ్ పూర్ణకాష్ 7వ తరగతి ఎం వెంకట సూర్య 9వ తరగతి, కె సంతోష్ 9వ తరగతి బి సాయి చంద్రిక 8వ తరగతి ఎల్ ఇందు సత్య దుర్గ. కె భువనేశ్వరి 10 వ తరగతి. వెండి పతకాలు గెలుపొందిన వారిలో వి వి వి ఎస్ గౌతమ్ కుమార్ 6 వ తరగతి, పి గణకార్తికేయ 6వ తరగతి, బి జీవన్ దుర్గేంద్ర 6వ తరగతి, టి పవనజ 6వ తరగతి, కె స్నేహ 5వ తరగతి ఉన్నారు. 38 మంది సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ అవార్డ్ లను గెలు పొందారు. ఈ కార్యక్రమంలో ఇండస్టీయల్ ఇన్ఫాస్ట్రక్షన్ కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లపూడి పెద్ది రాజు గారు మాట్లాడుతూ



ఈ పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనంలో రాష్ట , జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు రావడంలో చిత్రలేఖన ఉపాధ్యాయుడు కృషి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను పేరెంట్ కమిటీ చైర్మన్ శ్రీను, టిడిపి మండల అధ్యక్షుడు, ఏపిఐఐసి డైరెక్టర్ పెద్దిరాజు,జెట్టి మధు దుస్సాలువాతో సన్మానించారు. ఉపాధ్యాయులు సిహెచ్ శివకృష్ణ,మిరియాల కొండబాబు, ఉదయ్ కుమార్,పాల్ బాబు, సింహాచలం,ఎ అప్పారావు,విఘ్నేశ్వర రావు,కె సత్యబాబు, శాంతి ప్రియ, జయలక్ష్మి, ప్రశాంతి, పుష్పలత, రేష్మా, పార్వతీ దేవి, ఎస్ కె సెహ్నాజ్ అహ్మాదీ ,ఎం శాంతిబాబు , ఎల్. కొండబాబు,తదితరులు గ్రామ పెద్దలు,తల్లి దండ్రులు విద్యార్థులకు, చిత్రలేఖన ఉపాధ్యాయునకు అభినందనలు తెలియజేశారు.

# ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా పాలకొండలోని ఏరియా ఆసుపత్రి మరియు స్థానిక రైతులకు ఆర్ఓ ప్రక్రియలోని వ్యర్థ జలాలను పునర్వినియోగిస్తోన్న నెఫ్రోప్లస్



**పాలకొండ , మార్చి 12 ( మనం న్యూస్ ) :** ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆసియాలో అతిపెద్ద డయాలిసిస్ కేర్ నెట్‌వర్క్‌లలో ఒకటైన నెఫ్రోప్లస్, ఆంధ్రప్రదేశ్‌లోని పాలకొండలో డయాలిసిస్ సమయంలో ఉత్పత్తి చేయబడిన ఆర్ఓ వ్యర్థ జలాలను పాలకొండలోని ఏరియా ఆసుపత్రికి మరియు స్థానిక రైతు ఎస్. శ్రీనివాసరావుకు పంపిణీ చేయడం ద్వారా స్థానిక నీటి సంరక్షణ కార్యక్రమంను నిర్వహించింది. ఈ సందర్భంగా నెఫ్రోప్లస్ ప్రతినిధి రోహిత్ సింగ్ మాట్లాడుతూ ఈ నీటిని తాగునీటి అవసరాల కోసం వినియోగించరన్నారు. డయాలిసిస్ చికిత్సకు పెద్ద మొత్తంలో శుద్ధి చేసిన నీరు అవసరం అని, పాలకొండలోని నెఫ్రోప్లస్ డయాలిసిస్ కేంద్రంలో, సగటున ప్రతి రోజూ 30 నుంచి 35 హెమోడయాలిసిస్ సెషన్‌లు నిర్వహించబడతాయని, ప్రతి రోజూ దాదాపు 10,000 లీటర్ల వ్యర్థ జలాలు ఇక్కడ ఉత్పత్తి అవుతాయన్నారు. గత రెండు సంవత్సరాలుగా, ఈ వ్యర్థ జలాల ను పాలకొండలోని ఏరియా ఆసుపత్రికి పారిశుధ్య మరియు ఇతర చికిత్సేతర కార్యకలాపాల కోసం , అప్పుడప్పుడు ఆసుపత్రి నిర్మాణ సంబంధిత పనులకు మద్దతు ఇవ్వడానికి సరఫరా చేస్తున్నా రన్నారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవ అవగాహన కార్య క్రమంలో భాగంగా, వ్యవసాయ వినియో గం కోసం స్థానిక రైతు ఎస్. శ్రీనివాసరావుకు కూడా నీటిని పంపిణీ చేసినట్టు చెప్పారు. .వనరుల బాధ్యతాయుత వినియోగంలో ఆరోగ్య సంరక్షణ సంస్థలు ఉదాహరణగా ఉ ండాలన్నారు. డయాలిసిస్‌కు గణనీయమైన పరిమాణంలో శు ద్ధి చేసిన నీరు అవసరం. ఈ వనరును ఆలోచనాత్మకంగా , సమర్థవంతంగా నిర్వహించడం చాలా అవసరం అని, ఆర్ఓ వ్యర్థ జలాల పునర్వినియోగంతో సహా మా 'గ్రీన్ డయాలిసిస్' కార్య క్రమం, దేశవ్యాప్తంగా రోగులకు అధిక నాణ్యత డయాలిసిస్ సంరక్షణను అందించడం కొనసాగిస్తూనే, పర్యావరణ పరిరక్షణ పట్ల నెఫ్రోప్లస్ యొక్క



నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని అన్నారు. పాలకొండ ఏరియా హాస్పిటల్‌లోని సివిల్ సర్జన్ & మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. చిరంజీవి మాట్లాడుతూ, "ఆర్ఓ వ్యర్థ జలాల పునర్వినియోగం మా రోజువారీ వినియోగ అవసరాలకు చాలా ఉపయోగకరంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు వనరులను మరింత బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవడానికి వీలు కల్పిస్తాయి" అని అన్నారు.

## అడవుల్లో నిప్పు..మానవాళి మనుగడకే ముప్పు

- మద్దిగరువు సంతలో అటవీశాఖ అవగాహన



**జి.మాడుగుల , మార్చి 12 ( మనం న్యూస్ ) :** అడవుల్లో జరిగే అగ్ని ప్రమాదాలు ప్రకృతి సమతుల్యానికి మాత్రమే కాకుండా మానవాళి మనుగడకే ముప్పుగా మారుతున్నాయని అటవీశాఖ సెక్షన్ అధికారిణి ఎస్. సుజనశ్రీ తెలిపారు. జి.మాడుగుల మండలంలోని మద్దిగరువు వారపు సంతలో గురువారం అటవీశాఖ ఆధ్వర్యంలో అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో నిర్లక్ష్యంగా వెలిగించిన మంటలు, పొగ త్రాగి పడేసిన సిగరెట్ ముక్కలు, పొలాల అవశేషాలను కాల్చడం వంటి కారణాలతో అడవుల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. దీంతో అడవిలోని వృక్ష సంపద, వన్యప్రాణులు నాశనం అవుతాయని, పర్యావరణ సమతౌల్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. అడవుల్లోకి వెళ్లే సమయంలో మంటలు వేయకూడదని, ఎండిన గడ్డి లేదా ఆకులను కాల్చకూడదని, అగ్ని ప్రమాదం గమనించిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# అప్పు ఇచ్చి అధిక వడ్డీతో ప్రజలను వేధిస్తే కఠినంగా వ్యవహరిస్తాం : ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 12 :** జిల్లాలో కాల్‌మనీ వ్యాపారం నిర్వహిస్తూ ప్రజలను అధిక వడ్డీ రేట్లతో వేధిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, ఒక ప్రకటనలో హెచ్చరించారు. కాల్‌మనీ పేరుతో సాధారణ ప్రజలను మోసం చేయడం, అధిక వడ్డీ వసూలు చేయడం, అప్పు తీసుకున్న వారిని బెదిరించడం, ఇచ్చిన అప్పుకంటే అధికంగా వసూలు చేస్తూ ప్రజల ఆస్తులను స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు.ఈ సందర్భ ంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్, మాట్లాడుతూ - ఇటీవలి కాలంలో కొంతమంది వేరే జిల్లా వ్యక్తులు విజయనగరం జిల్లాకు వచ్చి అవసరాల్లో ఉన్న ప్రజలను గుర్తించి వారికి అప్పులు ఇచ్చి, అధిక వడ్డీ రేట్లు వసూలు చేస్తూ వారిని ఆర్థికంగా మరియు మానసికంగా వేధిస్తూ వ్యాపారం చేస్తున్నారని పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వీరు ప్రజల అవసరాలకు డబ్బులు ఇచ్చి వారి నుండి బ్లాంక్ ప్రామిసరీ నోటు, బాండ్ పేపర్, తెల్లకాగితం మీద సంతకాలు తీసుకోని వాటిని కోల్కతా, బిహార్ వంటి బయట రాష్ట్రాల న్యాయస్థానాలలో వేసి ప్రజలను న్యాయస్థా నాలకు రప్పించి, వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ వేధిస్తున్నారన్నారు. ఇలాంటి కాల్‌మనీ వ్యాపారం వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. కాల్‌మనీ వ్యాపారం నిర్వహించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి వారిపై కేసులు నమోదు చేసి, వారి ఆస్తులను జప్తుచేయటం జరుగుతుందని, వారి పై రౌడీ షీటులు తెరవబడతాయని, అవసరమైతే ఇటువంటి కేసులను స్వచ్ఛంద దర్యాప్తు సంస్థలైనటువంటి సి.బి.ఐ., ఈ.డి., సిట్ కు దర్యాప్తు కోసం బదిలీ చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరికైనా కాల్‌మనీ ద్వారా వేధింపులు ఎదురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో కాని, డయల్ 100/112కు కాని ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు.

**ప్రజలకు విజ్ఞప్తి**

ప్రజలు అవసరాల కోసం కాల్‌మనీ వ్యక్తులను ఆశ్రయించకుండా బ్యాంకులు, సహకార సంఘాలు వంటి చట్టబద్ధమైన ఆర్థిక సంస్థలను మాత్రమే సంప్రదించాలని జిల్లా ఎస్పీ సూచించారు. అలాగే ఎవరైనా అధిక వడ్డీతో అప్పులు ఇస్తూ వేధింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల భద్రత సంక్షేమం కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, అక్రమ కార్యకలాపాలను సహించబోమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

# ఆరోగ్య సేవా కేంద్రాన్ని ఆవిష్కరించిన స్టార్ హెల్త్

- ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, కర్నూలులో మరియు తెలంగాణలోని నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్‌లో క్లినిక్‌లు ఆవిష్కరణ
- డాక్టర్ కన్సల్టేషన్, ఎన్‌సీడీ స్క్రీనింగ్, పరీక్షలు, ఔషధాలు, పెద్దలకు న్యూమోకోకల్ వ్యాక్సిన్‌పరమైన సహాయం అన్నీ ఉచితం

**విశాఖపట్నం , మార్చి 12 ( మనం న్యూస్ ) :** భారత్‌లో ప్రముఖ స్టాండెలోన్ ఆరోగ్య బీమా దిగ్గజాల్లో ఒకటైన స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ సంస్థ మురళి నగర్ లో ఆరోగ్య సేవా కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ హిమాంశు వాలియా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో పలు ఆరోగ్య సేవా కేంద్రాలను ఆవిష్కరించినట్లు చెప్పారు. కమ్యూనిటీ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవల లభ్యతను పెంచే లక్ష్యంతో, కంపెనీ యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టబడిందన్నారు. ఈ క్లినిక్‌లు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, కర్నూలులో మరియు తెలంగాణలోని నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్, మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పిరమల్ స్వాస్థ్య భాగస్వామ్యంతో అమలు చేస్తున్న ఈ ఆరోగ్య సేవ కేంద్ర క్లినిక్‌లు రోగులకు ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య సేవలు అందిస్తాయన్నారు. వీటిలో డాక్టర్ కన్సల్టేషన్, ల్యాబ్ పరీక్షలు, అనీమియా, మధుమేహం, రక్తపోటు వంటి అంటువ్యాధి కాని వ్యాధుల స్క్రీనింగ్ ఉ ంటాయన్నారు. అదనంగా మందులు, ఆరోగ్య సలహాలు, పెద్దలకు న్యూమోకోకల్ వ్యాక్సిన్‌పరమైన సహాయం కూడా అందిస్తారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని క్లినిక్‌లు స్టార్ హెల్త్ చేపట్టిన విస్తృత 'ఆరోగ్య సేవా కేంద్ర' కార్యక్రమంలో భాగంగా ఉంటాయన్నారు. ఈ




కార్యక్రమం కింద దేశంలోని పలు రాష్ట్రాల్లో మొత్తం 32 కేంద్రాలు ఏర్పాటు చేసి, అంతగా హెల్త్‌కేర్ సేవలు అందని జిల్లాల్లో ప్రివెంటివ్ మరియు ప్రాథమిక ఆరోగ్య సేవల లభ్యతను పెంచడం లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఏపీ మరియు తెలంగాణ బిజినెస్ హెడ్ కేబీబీ శ్రీనివాస్ మాట్లాడుతూ "ఆరోగ్య సేవా కేంద్రం ద్వారా, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని సమాజాలకు ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య సేవల ప్రాప్యతను అందిస్తూ, స్టార్ హెల్త్ ముందడుగు వేసిందన్నారు. కష్టమర్ల కేంద్రంగా ఉ ంచుకుని రూపొందించిన ఈ కార్యక్రమం, వ్యక్తులు మరియు కుటుంబాల ఆరోగ్య అవసరాలకు మద్దతు ఇవ్వడంలో స్టార్ హెల్త్ పాత్రకు మరొక కొత్త కోణాన్ని జోడిస్తుందన్నారు. ఇది రోజువారీ ఆరోగ్య సేవల ప్రాప్యతను బలోపేతం చేయడంతో పాటు, సమాజంలోని కుటుంబాలకు నిజమైన విలువను అందిస్తుంది అని చెప్పారు.

# ఘనంగా వైసిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం ( మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ) , మార్చి 12 :** వైసిపి16 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 62 వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణ్ రావు,వార్డ్ అధ్యక్షులు భీశెట్టి గణేష్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ పాల్గొన్నారు.ముందుగా పార్టీ జెండా ఎగురవేసి, కార్యకర్తలు, నాయకులు సమక్షంలో కేకే కట్ చేసి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 40 వ వార్డ్ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు,59 వ వార్డ్ పరిశీలకులు బోగవల్లి నాగభూషణం,58 వ వాట్ పరిశీలకు పీలా అనంత్, 63 వ వార్డ్ అధ్యక్షులు యలగడ రాజు, నియోజకవర్గం క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షులు డాక్టర్ చింతా ప్రభాకర్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పూండి మల్లేశ్వరరావు ,రాష్ట్ర ఆర్టిఐ విభాగం కార్యదర్శి సింగవరపు



సత్యనారాయణ,జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గనగల లక్ష్మణరావు,వార్డ్ మహిళా అధ్యక్షురాలు ఇషా భారతి,బీసీ సెల్ అధ్యక్షులు నక్క సూర్యనారాయణ , నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షులు బాల మురళి,రాష్ట్ర సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి వంక గోపి రాజ్, జిల్లా సోషల్ మీడియా విభాగం ప్రధాన కార్యదర్శి స్పందన బాబూరావు ,అగస్టిన్,జిల్లా ప్రచార విభాగం కార్యదర్శి గణమనేని కామేశ్వర రావు,వార్డ్ మున్సిపల్ విభాగం అధ్యక్షురాలు అనంత లక్ష్మి పాల్గొన్నారు. 58 వ వార్డులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 58 వ వార్డు కార్పొరేటర్ గులివెందల లావణ్య ,వార్డ్ అధ్యక్షులు గులివిందల కృష్ణఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా మాజీ శాసన సభ్యులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వ యకర్త మళ్ళ విజయ ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండా ఎగురవేసి, కార్యకర్తలు, నాయకులు సమక్షంలో కేకే కట్ చేసి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు, 59 వ వార్డ్ అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ ,58 వ వార్డ్ పరిశీలకు పీలా అనంత్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి గొందేసి సత్యనారాయణ రెడ్డి, వార్డ్ మహిళా అధ్యక్షురాలు చుక్క వరలక్ష్మి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి తోనంగ రమణి, పొడుగు రాజు, నియోజకవర్గం ప్రచార విభాగం అధ్యక్షులు వార్రా సత్తిబాబు,జిల్లా ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శులు షేక్ ఖాన్ ,నరసింహమూర్తి ,మనోహర్, బింజి, పాల్గొన్నారు.




# సైబర్ నేరాల కట్టడికి వీడియో ప్రచార చిత్రాల ఆవిష్కరణ

- ప్రజల అవగాహన కోసం 24 రకాల సైబర్, ఆర్థిక నేరాలపై 24 షార్ట్ ఫిలింలు
- విశాఖ పోలీసులు రూపొందించిన షార్ట్ ఫిలింలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

**అమరావతి , మార్చి 12 ( మనం న్యూస్ ) :** సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు సహా ఇతర ఆర్థిక నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా విశాఖ పోలీసులు రూపొందించిన వీడియో ప్రచార చిత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. గురువారం జరిగిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఈ వీడియోలను వీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చీని అభినందించారు. మొత్తంగా 24 రకాల సైబర్ నేరాల మోడస్ ఆపరేండీపై 24 రకాల షార్ట్ ఫిలింలను విశాఖ పోలీసులు రూపొందించారు. దేశ వ్యాప్తంగా సైబర్, ఆర్థిక నేరాలు, డిజిటల్ మోసాల బారిన పడి రూ. 30,211 కోట్లను ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రికి బాగ్చీ వివరించారు. ఇక రాష్ట్రంలో 2021లో రూ. 34 కోట్లు, 2022లో రూ. 117.50 కోట్లు, 2023లో రూ. 378 కోట్లు సైబర్ ఫ్రాడ్ వల్ల ప్రజలు నష్టం పోయారని తెలిపారు. 2024లో రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలకు సంబంధించి 66,507 ఫిర్యాదులు అందితే రూ. 974.12 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వెల్లడించారు. 2025లో 64,048 ఫిర్యాదులు రాగా రూ. 828 కోట్లను సైబర్, ఆర్థిక, డిజిటల్ ఫ్లాడ్ వల్ల ప్రజలు నష్టపోయారని బాగ్చీ చెప్పారు. ఇక విశాఖ విషయానికి వచ్చేసరికి 2019 నుంచి ఇప్పటి వరకు మొత్తంగా రూ. 304 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. ఇలాంటి మోసాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ఈ షార్ట్ ఫిలింలను రూపొందించినట్టు విశాఖ సీపీ బాగ్చీ సీఎంకు వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించేలా చక్కటి షార్ట్ ఫిలింలు రూపొందించినందుకు విశాఖ సీపీ ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఎస్ సాయి ప్రసాద్ సహా ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## మజ్జూరి నారాయణరావును మర్యాదపూర్వకంగా కలిసిన భద్రకాళి టైల్స్ సంఘం సభ్యులు



**పాయకరావుపేట , మార్చి 12 ( మనం న్యూస్ ):** తుని-పాయకరావుపేట ప్రాంతాలకు చెందిన శ్రీ భద్రకాళి టైల్స్ వర్కర్స్ సంఘం సభ్యులు గురువారం శ్రీ సాయి శ్యామల భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావును మర్యాద పూర్వకం గా కలిసి సాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా మజ్జూరి నారాయణరావు మాట్లా డుతూ...భవన నిర్మాణ కార్మికులం దరూ తన కుటుంబ సభ్యులేనని తెలిపారు. కార్మికుల ఐక్యతతో సంఘాన్ని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. సంఘం అభివృద్ధికి అవసరమైన పలు సూచనలు, సలహాలు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళి టైల్స్ వర్కర్స్ సంఘం అధ్యక్షుడు వెలగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దాసరి విజయ్, కార్యదర్శి వనమాల రాంబాబు, జాయింట్ సెక్రటరీ సిద్ధాన సతీష్, కోశాధికారి గర్లంక శివ, సభ్యులు సాదు దుర్గ ప్రసాద్, కుంచే గోపి, చందక మణి, రాగోలు రమేష్ పాల్గొన్నారు.

### ఐఎన్‌టియుసి నాయకుడు,సుపథ,మన్యసీమ సంపాదకుడు

# యామిజాల రామనరసింహం (రాంజీ)కి ఘనంగా నివాళులు

**విశాఖపట్నం , మార్చి 12 ( మనం న్యూస్ ) :** తీవ్ర అనారోగ్యంతో మరణించిన ఐఎన్?టియుసి నాయకుడు, సుపథ, మన్యసీమ సంపాదకుడు యామిజాల రామనరసింహం (రాంజీ)కి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం దొండపర్తిలోని ఆయన నివాసంలో పలువురు ప్రముఖులు, జర్నలిస్టు రాంజీ పార్థవ దేహానికి పూలమాలలు సమర్పించిన నివాళులు అర్పించారు. ఐఎన్‌టియుసి నాయకులు రాంజీ పార్థవ దేహంపై ఐఎన్‌టియుసి జెండాను ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐఎన్‌టియుసి జాతీయ నాయకులు మంత్రి రాజశేఖర్, ఐఎన్‌టియుసి నాయకుడు, ఎఐబిఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త ధర్మాల వ్యాస శర్మ, బ్రాహ్మణ సంఘాల నాయకుడు జయంతి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో సంతాపసభ జరిగింది. గాజువాక మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ స్టీల్‌ప్లాంట్ ఆపరేషన్ డైరెక్టర్ ఎన్.ఎస్. రావు, ఎ. సన్యాసిరావు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ నిర్మాణ సమయంలో యూనియన్ పరంగా అనేక సలహాలు మేనేజ్‌మెంట్‌కు ఇవ్వడమే



కాకుండా క్లిష్ట పరిస్థితులను ఎలా అధికమించాలో అందిరతో చర్చించి సానుకూల వాతావరణాన్ని ఏర్పర్చాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. జయంతి ప్రకాష్ తన అనుబంధాన్ని గుర్తు చేశారు. ధర్మాల వ్యాస శర్మ మాట్లాడుతూ రాంజీతో 39 సంవత్సరాల స్నేహమే కాకుండా అన్నయ గా యూనియన్ లోను, ఆల్ ఇండియా బ్రాహ్మణ ఫ్రంట్ లో నన్ను రాష్ట్ర సమన్ల్వుకర్తగా నియమించడమే కాకుండా అనేక మందికి సహాయం చేసేవారని అన్నారు. వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని అన్నారు. ఇ్నన్ టియుసి నాయకులు రమణమూర్తి, మంత్రిగోపి నారాయణ వారి అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. జాతీయ నాయకుడు మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ యూనియన్ అధ్యక్షులు గా రాంజీ యూనియన్ పరంగా కాకుండా, అనేక విషయాల్లో ప్రత్యేకమైన వ్యూహాలు రచించి ప్లాంట్ నిర్మాణ దశలో మేనేజ్మెంట్కు సహకరించిన జరిగిందని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భగవంతుడు ధైర్యం ఆ కుటుంబానికి ఇవ్వాలని చెప్పారు. పూర్వపు ఎన్ టి సి నాయకులు అంబేద్కర్ మాట్లాడుతూ, సిద్ధార్థ పరంగా కొన్ని విషయాలలో విభేదాలు ఇలాంటి కృషిలో సమిష్టిగా చేశామని చెప్పారు. ఏఐ టుయు సి నాయకుడు దేశమంతుల ఆదినారాయణ మాట్లాడుతూ రాంజీ తెలివైనవాడు, వ్యూహాలు ఎలా ఉండేవంటే, ఓడిపోతారు అనుకున్న వాళ్లని గెలిపించడం, గెలుస్తారు అనుకునే వాళ్ళు ఓడించడం కార్యక్రమాలు చేసేవాడని చిన్న వయసులో మృతిచెందనం అందరికీ బాధాకరమైన విషయమని వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు ఆదిరాజు సన్యాసిరావు, శేషగిరి రావు, ఎన్.ఎస్.రావు, కె మురళీకృష్ణ,చంద్రశేఖర్, పి కాంతారావు, పి సత్యనారాయణ, పొట్టేలు రామకృష్ణ, గోపాల్, రామచంద్రుడు మరియు అనేక మంది కార్మిక నాయకులు బ్రాహ్మణ ప్రతినిధులు . ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్ ఎం వి ఎస్ జి తిలక్ శాస్త్రి మీడియా ప్రతినిధులు నివాళులు అర్పించారు.